క్లుప్తంగా

జయశంకర్‌కు బెస్ట్ రేర్ ఎర్త్ ఔట్‌రీచ్ అవార్డు



తిరుపతి సిటీ: ఎస్వీయూ ఫిజిక్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ సీకే జయశంకర్‌కు బెస్ట్ రేర్ ఎర్త్ ఔట్ రీచ్ అవార్డు దక్కింది. ఆయన ఎస్వీయూలో 34 ఏళ్ల పాటు చేసిన కృషిని గుర్తించిన రేర్ ఎర్త్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ అవార్డుకు ఎంపిక చేసింది. గోవాలో గురువారం ఇంధన భద్రత కోసం జరిగిన రేర్ ఎర్త్స్ అంతర్జాతీయ సదస్సులో అటామిక్ ఎనర్జీ కమిషన్ సెక్రటరీ డాక్టర్ అజిత్ కుమార్ మొహంతి నుంచి అవార్డు అందుకున్నారు.

మార్గదర్శిలో సీఐడీ సోదాలు

తిరుపతి క్రైం: తిరుపతి భవానీ నగర్ సర్కిల్‌లోని మార్గదర్శి చిట్ ఫండ్ కార్యాలయంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ విభాగం, సీఐడీ అధికారులు గురువారం దాడులు చేశారు. మార్గదర్శి,పలు చిట్ ఫండ్ కంపెనీల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో తీవ్ర అక్రమాలు, ఉల్లంఘనలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. 2021-22 మధ్య చిట్స్ మొత్తాలను మళ్లించినట్టు, ముందస్తు పద్ధతిలో డబ్బులు వసూలు చేసినట్టు అధికారులు గుర్తించారు.

పూర్వీకులకు ఎమ్మెల్సీ నివాళి

రామచంద్రాపురం: మండలంలోని తిమ్మరాజుపల్లిలో తన పూర్వీకుల సమాధుల వద్ద స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మురళీధర్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. తన పూర్వీకులకు నివాళులర్పించారు. మురళీధర్ తాతలు, తల్లిదండ్రుల జన్మస్థలం తిమ్మరాజుపల్లి. ఆయన ప్రస్తుతం నెల్లూరు జిల్లా రాపూరులో నివాసం ఉంటున్నారు. ఆయన వెంట న్యాయవాది లీలాక్రిష్ణ, తారకరాం, లోక ఉన్నారు.

21న బాలాలయ మహోత్సవం

చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ బాలాలయ మహోత్సవాన్ని 21న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ అగస్త్య మహాముని ప్రతిష్ఠించిన మూలస్థాన ఎల్లమ్మ భక్తులతో విశేష పూజలు అందుకుంటోందన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఈ నెల 21వ తేదీన తెల్లవారిజామున బాలాలయ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందులో ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరవుతారని వెల్లడించారు. ఆలయ ఈఓ పుట్టా రామకృష్ణారెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న పరిణయ వస్త్ర ప్రదర్శన



తిరుపతి కల్చరల్: దేశంలోని వివిధ రాష్ట్రాల డిజైనర్ల ఆధ్వర్యంలో ఫార్చ్యూన్ కెన్సెస్ హోటల్లో ఏర్పాటు చేసిన పరిణయ వస్త్ర ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఇందులో చేనేత వస్త్రాలు, ఉప్పాడ, కలంకారీ, మంగళగిరి, ప్రింట్, సిల్క్ చీరలు, కాటన్, కాశ్మీర్ సిల్క్, బ్లౌజులు, టాప్స్‌తో పాటు ఒన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ ఉన్నాయి. నిర్వాహకుడు టీవీ.రావు మాట్లాడుతూ ప్రదర్శన శుక్రవారం ముగుస్తుందన్నారు.

ముడుపుల కోసమే విమర్శలు

తిరుపతి కల్చరల్: ముడుపుల కోసం పార్టీని అడ్డు పెట్టుకుని వైఎస్సార్ సీపీ నేతలపై విమర్శలు చేసే వారిని ప్రజలు ఉపేక్షించరని ఆ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు హితవుపలికారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డిపై రామచంద్ర యాదవ్ చేసిన విమర్శలను ఖండించారు. మంత్రి పెద్దిరెడ్డి జిల్లా ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ మచ్చలేని నాయకుడిగా ఎదిగారని తెలిపారు. దీన్ని చూసి ఓర్వలేక రామచంద్రయాదవ్ ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

గద్దర్ ఆశయాలకు కృషి

పాకాల : ప్రజా గాయకుడు గద్దర్‌కు పలువురు ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక భారతం మిట్టలో గురువారం విప్లవ రచయితుల సంఘం సభ్యుడు, ఎంఈవో బాబ్జి ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు.

భక్తులకు రక్షణగా..



అలిపిరి నడక మార్గంలో చిరుత దాడిలో బాలిక మృతిచెందిన సంఘటనతో టీటీడీ యాజమాన్యం భక్తుల రక్షణకు పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా భక్తులను గుంపులుగా సెక్యూరిటీ సిబ్బందిని తోడు చేసి తిరుమలకు పంపుతోంది. ఈ క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది కర్రలు చేతపట్టుకుని గురువారం భక్తులకు రక్షణగా ముందుకుసాగారు. భక్తులు గోవింద నామ స్మరణతో తిరుమలకు నడక సాగించారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

క్రీడాకారులకు ఎంపీ గురుమూర్తి అభినందనలు



తిరుపతి మంగళం: నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ ఓపెన్ జూడో పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను గురువారం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అభినందించారు. జూడో సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్, ఉపాధ్యక్షుడు భానుప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి చీనేపల్లి కిరణ్‌కుమార్, కోచ్ గోపి గురువారం తిరుపతిలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ గురుమూర్తిని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ పతకాలు సాధించిన బి.కె. లావణ్య, ఆర్.ఝాన్సీ, రవితేజ, అనిత, ప్రభావతి, బాలును అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి జెన్ అకాడమీ రాజేష్, భానుప్రకాష్ రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. క్రీడల అభివృద్ధికి సాయం అందిస్తానని ఎంపీ గురుమూర్తి చెప్పారు.

సచివాలయ కన్వీనర్లకు రూ.10 లక్షల బీమా


మాట్లాడుతున్న సాంబతురు ప్రసాద్‌రెడ్డి

తిరుపతి మంగళం : వైఎస్సార్ సీపీ ప్రతి సచివాలయానికీ ముగ్గురు కన్వీనర్లను నియమించింది. వారి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ క్రమంలో వారికి పార్టీ నుంచి రూ.10 లక్షలు జీవిత బీమా అందిస్తున్నట్లు తిరుపతి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర హార్టికల్చర్ అడ్వైజర్ సాంబతురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం తిరుపతి ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో తిరుపతి నియోజకవర్గంలోని సచివాలయ కన్వీనర్లకు రూ.10 లక్షల జీవిత బీమా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లను నియమించిన నాయకులు శుక్రవారం బీమా రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. కార్పొరేటర్ బోకం అనీల్‌కుమార్, జేసీఎస్ జిల్లా అధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్, జేసీఎస్ నాయకులు దొడ్డారెడ్డి మురళీరెడ్డి, మద్దాలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తిరుపతి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ప్రసాద్ రెడ్డి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని గురువారం ఆయన నివాసంలో కలిసి సత్కరించారు.

తుడా చైర్మన్‌కు అభినందనలు



తిరుపతి మంగళం : తుడా చైర్మన్‌గా నియమితులైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి గురువారం రణధీర్‌పురం, సప్తగిరినగర్ పంచాయతీల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్‌లు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, అధ్యక్షులు మహ్మద్‌కాసీమ్, రజాక్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. పార్టీ నాయకులు మురళి, సతీష్, మురుగేష్, మహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి కానుక పంపిణీ


పాకాల: పెద్దగోర్పాడులో పెళ్లికానుకను అందజేస్తున్న నాయకులు


దామలచెరువులో ..


సీగొల్లపల్లిలో ..


చంద్రగిరిలో..

తిరుపతి రూరల్/పాకాల/చంద్రగిరి : తిరుపతి రూరల్ మండలం సీగొల్లపల్లికి చెందిన విడుదల సుప్రియరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డికి ఈ నెల 20న పెళ్లి జరగనుంది. వారికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుక పంపించారు. అలాగే పాకాల మండలంలోని పెద్దగోర్పాడుకు చెందిన నూతన వధూవరులు జశ్వంత్, సుజాతకు, దామలచెరువు పంచాయతీకి చెందిన నరేష్‌బాబు, మీనకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుక పంపించారు. అదేవిధంగా చంద్రగిరి మండలంలోని నరసింగాపురానికి చెందిన సుధీర్ కుమార్, కావేరికి వివాహం నిశ్చయమైంది. వారికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంపిన పెళ్లి కానుకను గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు అందజేశారు.

దార్శనిక పత్రం కాదు.. దృష్టిలోప వంచనా పత్రం


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

తిరుపతి కల్చరల్: 2047 దార్శనిక పత్రం అని చంద్రబాబు నాయుడు విడుదల చేసింది దృష్టిలోప వంచనా పత్రమని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఎద్దేవా చేశారు. ఆయన బుధవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు జాతీయ నాయుడు కాదని, ఆంధ్రరాష్ట్రంలో మినహా ఏ రాష్ట్రంలో టీడీపీ ఉనికిలో లేదన్నారు. అలాంటి పరిస్థితుల్లో దేశాభివృద్ధికి దార్శనిక పత్రం అంటూ హడావుడి చేయడం మాయ మాటలతో మభ్యపెట్టి ప్రజలను వంచించడమేనని ఆక్షేపించారు. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేసినట్లు చంద్రబాబు వ్యవహారం ఉందని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

రిమాండ్ ఖైదీ మృతిపై విచారణ

తిరుపతి అర్బన్: తమిళనాడుకు చెందిన రిమాండ్ ఖైదీ మృతిపై తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో ఈనెల 21న న్యాయ విచారణ చేపట్టనున్నారు. తమిళనాడు రాష్ట్రం, విరుదునగర్ జిల్లా, టేకుపట్టికి చెందిన సెల్వం సెల్లదొరై అలియాస్ కుమార్‌పై 2022లో అలిపిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అనారోగ్యంతో ఉన్న అతన్ని అదే ఏడాది జూలై 2న తిరుపతి ప్రత్యేక సబ్ జైల్ నుంచి తిరుపతిలోని రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన అదే నెల 4వ తేదీ మృతి చెందాడు. దీనిపై నిజనిర్ధారణ కోసం తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో 21వ తేదీ ఉదయం 11 గంటలకు విచారణ చేపట్టనున్నారు.

నేటి నుంచి త్యాగరాజ సంగీతోత్సవాలు

తిరుపతి కల్చరల్: త్యాగరాజ మండపంలోని సమావేశ మందిరంలో శుక్రవారం నుంచి 22వ తేదీ వరకు త్యాగరాజ సంగీతోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు త్యాగరాజ ఉత్సవ కమిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మోహన్ సుందరం తెలిపారు. ఆయన త్యాగరాజ మండపంలో ఉత్సవాల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా సంగీతోత్సవాలు నిర్వహిస్తూ త్యాగరాజ స్వామి సంగీత వైభవాన్ని చాటుతున్నామని తెలిపారు. ఈ ఏడాది ఐదు రోజులు ఉత్సవాలు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి, మాజీ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ టీఎస్.క్రిష్ణమూర్తి ఉత్సవాలను ప ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని గురువారం మంత్రి మేరుగు నాగార్జున, సినీ నటుడు మంచు విష్ణు, మలయాళ సినీ నటుడు ఉన్నికృష్ణన్ ముకుంద నాయర్, అడిషనల్ డీజీ శశిధర్ రెడ్డి దర్శించుకున్నారు. వారికి అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ఉన్నికృష్ణన్ ముకుందన్ నాయర్ తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

భాకరాపేట: మండలంలో తుడా నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో దేవేంద్రబాబు తెలిపారు. అయన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. మండలంలోని 13 పంచాయతీల్లో జరుగుతున్న జగనన్న సమావేశం, ధ్యాన మందిరాలు, రహదారులు, పలు అభివృద్ధి పనులును వెంటనే పూర్తి చేయాలన్నారు.

టీటీడీ చైర్మన్‌పై విమర్శలు విడ్డూరం

తిరుపతి కల్చరల్: ధార్మిక ప్రచారంతో పాటు మంచి కార్యక్రమాలతో భక్తులకు నిస్వార్థ సేవలు అందిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిపై శ్రీకాకుళంకు చెందిన ఆనంద ఆశ్రమ పీఠం నిర్వాహకుడు శ్రీనివాసానంద అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరమని తిరుపతి స్థానిక హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు డీఎంసీ.భాస్కర్ ఖండించారు. టీటీడీ చైర్మన్‌గా గతంలో భూమన కరుణాకరరెడ్డి దళిత గోవిందం, కల్యాణమస్తు, టీటీడీ వేద పాఠశాలలో దళితులకు ప్రవేశం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఇప్పటికైనా కువిమర్శలు మానుకోవాలని, లేకుంటే ప్రజల నుంచి ఛీత్కారం తప్పదని పేర్కొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితా

చంద్రగిరి: తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని చంద్రగిరి తహసీల్దార్ శిరీష ఆదేశించారు. ఆమె గురువారం బీఎల్‌వోలతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను పరిశీలించాలన్నారు. డబుల్ ఎంట్రీలు, డెత్‌లు, కొత్త ఓటరు నమోదు జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు. డీటీలు మోహన్, అమృత, ఏఎస్‌వో స్వర్ణలత, ఆర్ఐ సులోచనమ్మ, సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు

పాకాల: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ యశ్వంత్ హెచ్చరించారు. ఆయన గురువారం వైఎస్సార్ సీపీ, టీడీపీ నాయలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించరాదన్నారు. సీఐ ఓబులేశు, వైఎస్సార్ సీపీ నాయకులు నంగా బాబురెడ్డి, చెన్నకేశవరెడ్డి, లోకనాథం, హరికృష్ణారెడ్డి, రాయలసీమ మోహన్, నాగరాజనాయుడు, రెడ్డిప్రసాద్, పొల్లున, బాలాజి, మోహన్ పాల్గొన్నారు.

ఎస్వీయూలో అధికారులు అప్రమత్తం

తిరుపతి సిటీ : ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో చిరుత సంచరిస్తోందన్న ప్రచారం నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం వర్సిటీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇంజనీరింగ్ హాస్టల్ గ్రౌండ్ సమీపంలో చిరుత కాలి ముద్రలు ఉన్నాయని విద్యార్థులు చూపిన చిత్రాలు శునకాలవని అటవీశాఖ అధికారులు తేల్చడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో సాయంత్రం 6 గంటలపైన గ్రౌండ్లు, జనసంచారం లేని ప్రాంతాలు, అటవీ ప్రాంతం అంచున వున్న రోడ్లపైన తిరగరాదని విద్యార్థులను ఆదేశించారు.

మీ బిడ్డగా మోహిత్‌రెడ్డిని ఆదరించండి


చెవిరెడ్డి లక్ష్మికి హారతి పదుతున్న మహిళలు

తిరుపతి రూరల్: వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి కోరారు. ఆమె గురువారం సీమల్లవరం పంచాయతీలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ మొక్కల భారతి, ఎంపీటీసీ సుభాషిణి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన పనులను వివరించారు. చేసిన మేలును గుర్తుంచుకుని వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మారెడ్డి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

డీటీ అశోక్‌పిళ్లైకి తుడా చైర్మన్ నివాళి

తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌పిళ్లై(48) గురువారం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా కాలేయ, రక్త సంబంధ వ్యాధితో బాధపడుతూ చెన్నై అపో లో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించి గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు వేముల యశోద, విడుదల మాధవరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు ఓటేరులోని అశోక్‌పిళ్లై నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను మోహిత్‌రెడ్డి కొనియాడారు.

సమన్వయంతోనే తిరుపతి అభివృద్ధి


అధికారులతో సమావేశమైన డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి తుడా: టీటీడీ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, ఏపీఎస్పీడీసీఎల్ సంయుక్తంగా తిరుపతిని అభివృద్ధి చేయనున్నట్లు డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం టీటీడీ పరిపాలన భవనంలోని చీఫ్ ఇంజినీర్ నాగేశ్వర రావు చాంబర్లో అధికారులతో సమావేశమై అభివృద్ధి ప్రణాళికలు, 13 రోడ్ల ఆధునికీకరణ తదితరాలపై సమీక్షించారు. భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో చేపట్టాల్సిన అభివృద్ధిపై సమన్వయం కోసం అధికారులతో కమిటీ వేశామన్నారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి సూచనలు, టీటీడీకి అవసరమైన వసతుల కల్పన, నగర అభివృద్ధికి టీటీడీ చేపట్టాల్సిన పనుల భాగస్వామ్యంపై చర్చించినట్లు చెప్పారు. టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఈ మోహన్, డీసీపీ శ్రీనివాసులురెడ్డి, ఎస్పీడీసీఎల్ డీఈలు దామోదరం, వాసుదేవరెడ్డి, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు ఇమామ్ సాహెబ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఆలోచనలకు పదనుపెట్టాలి

తిరుపతి సిటీ : విద్యార్థులు వినూత్న ఆలోచనలకు పదునుపెట్టాలని ఐఐటీ ఖరగ్‌పూర్ రిటైర్డ్ ప్రొఫెసర్ వి.వాసుదేవ రావు పిలుపునిచ్చారు. కరకంబాడి రోడ్డులోని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో గురువారం మెకానికల్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం సంయుక్తంగా ఆడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ – పురోగతి అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునే కార్యక్రమంలో భాగంగా అమరరాజా ఫ్యాక్టరీని సందర్శించారు.

సంక్షేమం వివరిస్తూ.. సమస్యలు పరిష్కరిస్తూ..


గ్రామస్తులకు పథకాలను వివరిస్తున్న హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు హర్షిత్‌రెడ్డి గురువారం సూరావారిపల్లి, రెడ్డివారిపల్లి, గొల్లపల్లి, ఆముదాలపల్లి, రేణుకాపురంలో గడప గడపకూ మీ హర్షిత్ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించి వారు పొందిన ప్రభుత్వ పథకాలు తెలిపారు. సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, ఆర్సీపురం ఇన్‌చార్జి గణపతి నాయుడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేష్, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, చిట్టిబాబు, సర్పంచ్ గణపతిరెడ్డి పాల్గొన్నారు.

సన్మానం



టీటీడీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని గురువారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి సత్కరిస్తున్న ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు, వై.ప్రవీణ్

మహిళా వర్సిటీలో స్మార్ట్ స్కిల్స్‌పై శిక్షణా శిబిరం

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ సెంటర్, ఏషియా పసిఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఫర్ ఐసీటీ, బంగ్లాదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా గురువారం వర్సిటీలోని సావేరి సెమినార్ హాల్‌లో స్మార్ట్ స్కిల్స్ వర్క్‌షాపును నిర్వహించారు. వీసీ భారతి మాట్లాడుతూ మహిళా వర్సిటీలో ఆరు ఇంక్యుబేషన్ సెంటర్లు ఉన్నాయన్నారు. మహిళలను ప్రోత్సహించేందుకు లేటెస్ట్ టెక్నాలజీస్, డిజిటల్ మార్కెటింగ్, బ్రాండింగ్, స్టోరీ టెల్లింగ్, సోషల్ మీడి యా మార్కెటింగ్‌తో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే విధానాలపై శిక్షణ ఇస్తా రని తెలిపారు. రిజిస్ట్రార్ రజిని, మాజీ వీసీ దుర్గాభవాని, ఏషియా పసిఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఫర్ ఐసీటీ డెవలప్‌మెంట్ డైరెక్టర్ కియాంగ్‌కో తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి ఆరోగ్యప్రదాత చెవిరెడ్డి


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వైస్ ఎంపీపీ యశోద

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా వైద్య శిబిరాలు నిర్వహి స్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోగ్య ప్రదాతగా నిలుస్తున్నారని తిరుప తి రూరల్ వైస్ ఎంపీపీ వి.యశోద కొనియాడారు. ఆమె గురువారం తిరుచానూరు, దామినేడు, యోగిమల్లవరం, కుంట్రపాకం నాగూరుకాలనీ, వెంకటపతినగర్, దుర్గసముద్రం వడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరాలను పరిశీలించారు. సర్పంచులు రామచంద్రారెడ్డి, చిన్నియాదవ్, శుభపద్మానాభరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కరిమల వలీ పాల్గొన్నారు.